

శ్రీ పొట్టిశ్రీరాములు నెల్లూరు
వార్త

# క్రీడా ప్రతిభను ప్రోత్సహిస్తేనే పతకాలు

- క్రీడాకారుల సమస్యలను లోక్‌సభలో ప్రస్తావించిన ఎంపీ వేమిరెడ్డి
- మొగళ్లపాలెం వద్ద నిర్మించిన ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్ ఏర్పాటు చేయండి
- యువత సామర్థ్యాలను వెలికితీయాల్సిన అవసరం ఉంది
- నెల్లూరు పార్లమెంట్ సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్‌రెడ్డి



**నెల్లూరు రూరల్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** జిల్లా క్రీడాకారులకు సంబంధించి కల్పించాల్సిన వసతులపై లోక్‌సభలో మాట్లాడారు. మంగళవారం లోక్‌సభలో జీవో అవర్ సందర్భంగా పలు అంశాలను సభ ముందుకు తెచ్చారు. నెల్లూరు జిల్లాలోని మొగళ్లపాలెం వల్ల నిర్మించిన మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్‌ని మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. క్రీడలు దేశ సమగ్ర అభివృద్ధి, వ్యక్తి వికాసంలో ఎంతో ముఖ్యపాత్ర పోషిస్తాయని ఎంపీ వేమిరెడ్డి అన్నారు. దేశం గత కొన్నేళ్లుగా క్రీడల్లో స్థిరమైన పురోగతి సాధిస్తోందని, ఇటీవలి ఒలింపిక్స్, పారాలింపిక్స్‌లో సాధించిన విజయాలే ఇందుకు నిదర్శనమన్నారు. 2036 ఒలింపిక్స్ కోసం కేంద్ర బిడ్డింగ్ వేస్తున్నందుకు సంతోషిస్తూ.. దానికి అనుగుణంగా యువ ప్రతిభను ప్రోత్సహించాల్సిన అవసరం ఉందన్నారు. దేశంలో క్రీడలను ప్రోత్సహించడంలో ఖేలో ఇండియా ప్రముఖ పాత్ర పోషిస్తోందని, కేంద్ర బడ్జెట్‌లో రూ.9000 కోట్లు కేటాయించడాన్ని స్వాగతిస్తున్నామన్నారు. అయితే ఖేలో ఇండియా పథకం కింద నెల్లూరు జిల్లా మొగళ్లపాలెం వద్ద మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్ నిర్మించడం జరిగిందని, ప్రారంభానికి సిద్ధంగా ఉందన్నారు. ఈ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్ లేకపోవడం వల్ల యువ అథ్లెట్లు ప్రాక్టీస్ చేయడానికి, ప్రతిభను, సామర్థ్యాలను మెరుగుపరచడానికి ఇబ్బందులు పడాల్సి వస్తోందన్నారు. ఈ నేపథ్యంలో మొగళ్లపాలెం మల్టీపర్పస్ ఇండోర్ స్పోర్ట్స్ కాంప్లెక్స్‌లో 400 మీటర్ల సింథటిక్ అథ్లెటిక్ రన్నింగ్ ట్రాక్ (8 లేన్) మంజూరు చేయాలని విజ్ఞప్తి చేశారు. అందుకు తగిన ప్రతిపాదనలు కేంద్ర యువజన వ్యవహారాలు, క్రీడల మంత్రిత్వ శాఖకు సమర్పించామన్నారు. వీలైనంత త్వరగా ట్రాక్ మంజూరు చేయాలని సంబంధిత మంత్రికి సభాపూర్వకంగా విజ్ఞప్తి చేశారు.

# బాలికల పట్ల అసభ్యంగా ప్రవర్తిస్తే కఠిన చర్యలు

## - మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కెసిహెచ్ రామారావు





నెల్లూరు క్రైమ్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త: సమాజంలోని మహిళలు, బాలికల పట్ల ఎవరైనా అమ ర్యాదగా అసభ్యంగా ప్రవర్తిస్తే వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని మహిళా పోలీస్ స్టేషన్ డిఎస్పి కేసిహెచ్ రామారావు తెలిపారు. నెల్లూరు జిల్లా ఎస్పీ జి. కృష్ణకాంత్ ఆదేశాల మేరకు మంగళవారం దర్గామిట్టలోని ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థినీలకు నిర్వహించిన అవగాహన సదస్సులో డిఎస్పీ పాల్గొని మాట్లాడారు. సమాజంలో మహిళలపై జరుగుతున్న నేరాలు, మహిళలు, బాల బాలికల సంరక్షణ చర్యలు, బాల్య వివాహాలు, ఫోక్సో యాక్ట్, మానవ అక్రమరవాణా, మాదకద్రవ్యాల దుర్వినియోగం, చైల్డ్ పోర్నోగ్రఫీ, సైబర్ క్రైమ్‌లపై కళాశాల విద్యార్థినులకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ మహిళా పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ సిహెచ్ ఏసుదాసు, సెట్నెల్ సిఈఓ ఏ.నాగేశ్వరావు, మహిళ పోలీస్ స్టేషన్ సి.ఐ సి. కృష్ణారెడ్డి, యాంటీ హ్యూమన్ ట్రాఫికింగ్ యూనిట్ ఎఎస్ఐ వై. శ్రీహరి, సిబ్బంది కె.ప్రసాద్, టీవీఎస్ రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

# ఫ్లోర్ పాయింట్ల వద్ద పూల మొక్కల కుండీలను ఏర్పాటు చేయండి : కమిషనర్



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగర పాలక సంస్థ పరిధిలోని అన్ని డివిజన్లలో బహిరంగ ప్రదేశాల్లో వ్యర్థాలు వేస్తున్న ఫ్లోర్ పాయింట్లను గుర్తించి, ఆయా ప్రాం తాలను శుభ్రపరిచి అక్కడ పూల మొక్కల కుండీలను ఏర్పాటు చేసి రక్షణ కల్పించాలని కమిషన ర్ సూర్యతేజ ఆదేశించారు. పారిశుద్ధ్య పనుల పర్యవేక్షణలో భాగంగా మంగళవారం 43వ డివిజన్ కోటమిట్ట, జండా వీధి, కుమ్మరి వీధి, ఫిష్ మార్కెట్ తదితర ప్రాంతాలలో కమిషనర్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కోటమిట్ట షాది మంజిల్ ప్రాంతం నుంచి ఏర్పాటు చేసి ఉన్న డివైడర్ పై మొక్కలకు ట్రిమ్మింగ్ చేసి డివైడర్లు శుభ్రంగా ఉంచేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. డ్రైను కాలువల్లో పూడికతీత అనంతరం రోడ్లపై సిల్టును ఉంచరాదని, ఎప్పటికప్పుడు తరలించేయాలని ఆదేశించారు. ప్రధానమైన ప్రాంతాల్లో వ్యర్థాలు వేయకుండా పూల మొక్కలు కుండీలను ఫెన్సింగ్ తో పాటు ఏర్పాటు చేసినందుకు స్థానిక శానిటేషన్ సెక్రటరీ, శానిటేషన్ ఇన్స్పెక్టర్ లను కమిషనర్ ప్రశంసించారు. ప్రతి సచివాలయ సెక్రెటరీ కి 100 పూలకుండీల మొక్కలను అందజేసి వారి డివిజన్ పరిధిలో ఏర్పాటు చేసుకొనేలా, మొక్కలకు రక్షణ కల్పించేలా ఫెన్సింగ్, క్రమం తప్పకుండా నీటిని పోసే విధంగా ప్రణాళికలు సిద్ధం చేయాలని ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ను కమిషనర్ సూచించారు. స్థానిక చేపల మార్కెట్ సమీపంలోని సబ్ స్టేషన్ వద్ద ఉన్న ఐలాండ్ లో గతంలో సూచించిన విధంగా పచ్చదనాన్ని మెరుగుపరిచి అందంగా తీర్చిదిద్దారని, ఇదేవిధంగా మరికొన్ని ప్రాంతాలను గుర్తించి ఐలాండ్ లను ఏర్పాటు చేయాలని సూచించారు. అనంతరం స్థానిక ఫిష్ మార్కెట్ సమీపంలోని అన్నా క్యాంటీన్ ను కమిషనర్ సందర్శించి ప్రజలకు అందుతున్న ఆహార నాణ్యతను పరిశీలించారు. క్యాంటీన్లోని వాటర్ ప్లాంట్ ను క్రమం తప్పకుండా పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరికి టోకెన్ విధానం ద్వారానే ఆహారాన్ని అందించాలని నిర్వాహకులకు కమిషనర్ సూచించారు. ఈ కార్యక్రమంలో నగరపాలక సంస్థ ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ చైతన్య, ఉద్యాన శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ ప్రదీప్ కుమార్, వెటర్నరీ డాక్టర్ మదన్మోహన్, ఇంజనీరింగ్ విభాగం ఈ.ఈ, సచివాలయ సెక్రటరీలు సిబ్బంది పాల్గొన్నారు.

# జాతీయస్థాయి మెయిన్స్ జనవరి2025లో నారాయణ విద్యార్థుల ప్రతిభ



**నెల్లూరు, ఫిబ్రవరి11 ప్రభాతవార్త–విద్య** మంగళవారం విడుదలైన మెయిన్స్ జనవరి 2025 సెషన్స్ పర్సెంటైల్‌లో నారాయణ ఐఐటి అకాడమీ విద్యార్థులు జాతీయ స్థా యిలో 5 మంది నూటికి నూరు శాతం సాధించి సత్తా చాటారు. నారాయణ ఐఐటి అకాడమీ నుండి కె.పూర్వ్ వ్రజ్ మ్యాథ్స్ 100కి నూరు మార్కులు, 99.98 పర్సంటైల్స్ సాధించారు. అలాగే యం.మధుకిరణ్‌రెడ్డి 99.93, బి.భానురుషిక్ 99.92, ఎం.అఖిలేష్ 99.91, ఎం.హేమంత్‌సాయి 99.84, సిహెచ్.నరసింహతేజ 99.76, కే.అరశిత 99.71తో ఉత్తమ పర్సంటైల్స్ సాధించారు. ఈ సందర్భంగా నారాయణ విద్యాసంస్థల జిఎం వేమిరెడ్డి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ఉత్తమ ఫలితాలు సాధించటం గర్వకారణమన్నారు. 99కు పైగా 35మంది, 98కిపైగా 62మంది, 97కుపైగా 87మంది ప్రతిభ చూపారన్నారు. ఈ కార్యక్రమంలో డీన్స్, కోర్డీన్స్, ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

# పొగాకు రైతులకు, కోల్డ్ స్టోరేజీ యాజమాన్యానికి పలు సూచనలు అందజేసిన వేలం నిర్వహణాధికారి



**కందుకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** కందుకూరు 26,27 పొగాకు బోర్డు పరిధిలో పొగాకు రైతులకు, కోల్డ్ స్టొరేజీ యాజమాన్యానికి వేలం నిర్వహణాధికారి పలు సూచనలు చేశారు. పొగాకు రైతులు పొగాకు బోళ్లు కోల్డ్ స్టొరేజీలో పెట్టుకోవడానికి ముందు రోజు బోర్డు వారి వద్దకు వచ్చి బేల్స్‌స్టొరేజీలో పెట్టుకోడానికి తప్పని సరిగా అనుమతి తీసుకొని బేల్స్‌ను కోల్డ్ స్టొరేజీలో పెట్టుకోవాలన్నారు. అలాగే పొగాకు బేల్స్‌ను కోల్డ్ స్టొరేజీలో నుండి బయట తీసేటప్పుడు కూడా తప్పనిసరిగా బోర్డు వారి వద్దకు వచ్చి పర్మిషన్ తీసుకోవాలన్నారు. కోల్డ్ స్టొరేజీ యాజమాన్యం వారు కూడా బోర్డు వారిచే తెలిపిన సూచనలు పాటించాల్సిందిగా విజ్ఞప్తి చేశారు. కోల్డ్ స్టొరేజ్ వారు పొగాకు రైతులు దగ్గర ట్రాన్సిట్ నోట్ ను చూసి బేల్స్‌ను స్టొరేజీకి అనుమతి ఇవ్వాలని కోరారు. అలా చేయని యెడల వారిపై చర్యలు తీసుకోబడునని తెలిపారు. అలాగే బోర్డు వారికి కోల్డ్ స్టొరేజీలో నిల్వ ఉంచిన బేల్స్‌ను, నిల్వ నుంచి బోర్డుకు తరలించిన వివరాలను రైతు వారీగా ప్రతి వారం తెలియజేయాలని సూచించారు.

# ఎనిమిదేళ్ల బాలికపై అత్యాచారయత్నం... వ్యక్తికి దేహశుద్ధి

**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త** కావలి పట్టణ అరుంధతీయవాడలో ఎనిమిదేళ్ల బాలికపై 45యేళ్ల వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడిన సంఘటన మంగళవారం తీవ్రసంచలనం సృష్టించింది. ఈ వీధిలోని మూడుపోర్షన్ల ఇంట్లో పైపోర్షన్‌లో ఈ బాలిక, మధ్యపోర్షన్‌లో అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తి ఉంటున్నారని పోలీసులు తెలిపారు. ఎవరూలేని సమయంలో పైపోర్షన్‌లో ఉన్న బాలికను ఇంటిలోకి పిలిచి గుండెమడకల రమేష్ అనే వ్యక్తి అత్యాచారయత్నానికి పాల్పడడంతో బాలిక కేకలువేసినట్లు పోలీసులు తెలిపారు. ఆ బాలిక కేకలతో పక్కనేఉన్న ఇళ్లల్లోనివారంతా కాపాడి అత్యాచారయత్నానికి పాల్పడిన వ్యక్తికి దేహశుద్ధిచేశారు. బాలిక తల్లిదండ్రులు 1వపట్టణ పోలీసుస్టేషన్‌లో ఫిర్యాదు చేశారు. ఎస్ఐ సుమన్ కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# ఎంఐజీ లేఅవుట్స్ కోసం ప్రభుత్వ స్థలాలను గుర్తించండి

- పదిరోజుల్లో ప్రభుత్వ స్థలాలను గుర్తించాలి
- నుడా చైర్మన్ విజ్ఞప్తి మేరకు అనధికార లేఅవుట్స్ గుర్తింపు కోసం ప్రత్యేక టీమ్‌ను ఏర్పాటు
- రెవెన్యూ అధికారులకు జిల్లా కలెక్టర్ ఓ. ఆనంద్ ఆదేశాలు



**నెల్లూరు, ఫిబ్రవరి11, ప్రభాతవార్త–కలెక్టరేట్** ఎంఐజీ లేవుట్స్ కోసం జాతీయరహదారి సమీపంలో ఉండే ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలు, తహశీల్దార్లను జిల్లాకలెక్టర్ ఆనంద్ ఆదేశించారు. కలెక్టరేట్ లోని తిక్కన్న ప్రాంగణం నుంచి వీడియో కాన్ఫరెన్స్ ద్వారా వారితో మాట్లాడారు. నుడా చైర్మన్ కోటంరెడ్డి శ్రీనివాసులరెడ్డి హాజరై అధికారులతో మాట్లాడుతూ నుడా పరిధిలో ఏర్పాటు చెయ్యబోతున్న ఎంఐజీ లేఅవుట్స్‌కు ప్రభుత్వ స్థలాలను గుర్తించి వారం రోజుల్లో నివేదిక అందించాలని కలెక్టర్ ఆదేశించారు. కలెక్టర్ ఆనంద్ అధికారులను ఆదేశించారు. వారం రోజుల్లో నివేదికను ఇవ్వాలన్నారు. మంత్రి నారాయణ ఆదేశాల మేరకు త్వరితగతిన స్థలాలను గుర్తించాలన్నారు. జిల్లాలోని ఎనిమిది నియోజకవర్గాల్లో నుడా విస్తరించి ఉందని ఆయా ప్రాంతాల్లో ఎంఐజీ లేఅవుట్స్ వేస్తున్నట్లు కలెక్టర్ వివరించారు. డివిజన్ల స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో పర్యటించి ఐదు ఎకరాలపైబడిన స్థలాలను గుర్తించి తనకు నివేదిక ఇవ్వాలన్నారు. జిల్లా సమగ్రాభివృద్ధి కోసం అందరూ కష్టపడి పని చెయాలనిపిలుపునిచ్చారు. వీడియో కాన్ఫరెన్స్ అనంతరం నుడా చైర్మన్ కోటంరెడ్డి మీడియాతో మాట్లాడుతూ తాను చైర్మన్‌గాప్రమాణస్వీకారం చేసినప్పటికే నుడా ఖజానా ఖాళీగాఉందన్నారు. నుడా తరఫున అండర్ గ్రైండ్ డ్రైనేజీకి 15కోట్లు, వాటర్ పైప్ లైన్ నిర్మాణానికి 6కోట్లు కేటాయించామన్నారు. కార్పొరేషన్ అభివృద్ధిలో నుడా భాగస్వామ్యం అవడం సంతోషంగా ఉందన్నారు. నుడా తరపున ఎంఐజీ లేవుట్స్ ఏర్పాటు చేసి.. అందులో మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించినట్లు కోటంరెడ్డి తెలిపారు. తన అభ్యర్ధన మేరకు ప్రభుత్వ స్థలాలను గుర్తించాలని ఆర్డీవోలకు జిల్లా కలెక్టర్ ఆనంద్ ఆదేశాలిచ్చారన్నారు.. మంత్రి పొంగూరు నారాయణ ఆధ్వర్యంలో నుడాను అభివృద్ధి చేసుకుంటామన్నారు. నుడా పరిధిలో ఇంకా అనధికార లేఅవుట్స్ చాలా ఉన్నాయని, వాటిని గుర్తించేందుకు ప్రత్యేక బృందాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కలెక్టర్ వెల్లడించారని కోటంరెడ్డితెలిపారు. జిల్లాలో ఉండే అనధికార లేఅవుట్స్‌ను ఇప్పటి గుర్తించామని, వాటిని ఖచ్చితంగా డెమాలిష్ చేస్తామన్నారు. మరిన్ని లేవుట్స్ కూడా ఉన్నట్లు తనదృష్టికి వచ్చిందన్నారు. ప్రభుత్వ స్థలాలను ఆక్రమించి లేవుట్స్ వేస్తే.. ఆస్థలాన్ని స్వాధీనం చేసుకుంటామన్నారు. ప్రజల సంక్షేమంకోసం కలెక్టర్ నిరంతరం కృషిచేస్తున్నారని ఆయన కొనియాడారు. నుడా వైస్ చైర్మన్ సూర్యతేజ, జేసీ కార్తీక్, నెల్లూరు ఆర్డీవో, తహశీల్దార్‌లతో పాటు నుడా అధికారులు, నుడా కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.

# ఆస్తి పన్ను బకాయిల వసూళ్లను వేగవంతం చేయండి : కమిషనర్ సూర్యతేజ



**నెల్లూరు కార్పొరేషన్, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** నెల్లూరు నగరపాలక సంస్థ పరిధిలోని ఆస్తి పన్ను, నీటి పన్ను, ఖాళీ స్థలం పన్ను, షాపు రూముల బాడుగలు, పన్నుల వసూళ్లకై నిర్దేశించిన లక్ష్యాలను వేగవంతంగా పూర్తి చేసి, 100 లక్ష్యాలను సాధించాలని కమిషనర్ సూర్యతేజ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ పరిపాలనా కార్యదర్శులను ఆదేశించారు. నెల్లూరు నగర పాలక సంస్థ రెవెన్యూ విభాగం అధికారులు, సచివాలయ అడ్మిన్ కార్యదర్శులతో కమాండ్ కంట్రోల్ విభాగంలో మంగళవారం వారాంతపు సమీక్ష సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు ప్రతిరోజు మిగిలిన కార్యదర్శులతో సమావేశాన్ని నిర్వహించి నిర్దేశించిన పలు లక్ష్యాలను సాధించే దిశగా విధులను పంచుకొని పూర్తిస్థాయిలో పూర్తి అగునట్లు చర్యలు తీసుకోవాలని సూచించారు. సచివాలయ పరిధిలోని స్థానిక సమస్యలు పరిష్కారమయ్యేలా ప్రయత్నించాలని, అవసరమైన ఎడల ఉన్నతాధికారులకు తెలియచెసి సమస్యను పరిష్కరించే విధముగా చర్యలు తీసుకోవాలని సూచించారు. వార్డు సచివాలయ కార్యదర్శులు అంతా విధుల నిర్వహణలో అత్యంత క్రమశిక్షణను పాటించాలని సూచించారు. నిర్దేశించిన లక్ష్యాలను తప్పనిసరిగా సాధించేలా కృషి చేయాలని తెలిపారు. పన్నుల వసూళ్లకు ప్రతిరోజు ఉదయం నుంచి క్షేత్రస్థాయిలో ఆస్తి పన్ను, నీటి చార్జీలు వసూళ్ళ కొరకు పర్యటించాలని సూచించారు. పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించేందుకు వార్డు సచివాలయ అన్ని విభాగాల కార్యదర్శులను సమన్వయం చేసుకుని వ్యవహరించాలని సూచించారు. పన్ను బకాయిలు ఉన్న ప్రతి ఒక్క ఆస్తి యజమానికి నోటీసులు జారీ చేసి నిర్దేశించిన సమయంలోపు చెల్లించని పక్షంలో తాగునీటి కుళాయి కనెక్షన్ తొలగిస్తామని హెచ్చరికలు బకాయిదారులకు తెలియజేయాలన్నారు. అందుబాటులో లేని భవన యజమానులను ఫోన్ ద్వారా సంప్రదించి ఆన్లైన్ పేమెంట్ చేయించేలా తగిన చర్యలు తీసుకోవాలని కమిషనర్ సూచించారు. ఈ ఆర్థిక సంవత్సరం మార్చి నెల 31వ తేదీ నాటికి నిర్దేశించిన లక్ష్యాలను అందుకోని కార్యదర్శులపై శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. మొండి బకాయిదారులను గుర్తించి మున్సిపల్ చట్ట ప్రకారం వారిపై తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. అలాగే సచివాలయం పరిధిలోని నూతన భవనములు , అదనపు నిర్మాణాలు చేపట్టి పూర్తి అయిన భవనములను కార్యదర్శులు గుర్తించి వాటిని ఆస్తిపన్ను పరిధిలోకి వచ్చేలా చర్యలు , అలాగే రెవిన్యూ ఇనిస్పెక్టర్లులు, అడ్మిన్, ఇన్చార్జి పరిపాలనా కార్యదర్శులుగా వున్న కార్యదర్శులు పన్ను వసూళ్లపై శ్రద్ధ వహించవలసినదిగా ఆదేశించారు. పన్నుల వసూళ్ల లక్ష్యాలను సాధించడంలో నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నందుకు పి. రమ్య రామ్మూర్తి నగర్, ఎం. సాయి పూజ ఆదిత్య నగర్, జె.జయ లక్ష్మి బర్మాషల్ గుంట వార్డు సచివాలయ ఇన్చార్జి పరిపాలనా కార్యదర్శులకు షోకాజు నోటీసులు జారీ చేయమని కమిషనర్ ఆదేశించారు. ఈ సమావేశంలో నగర పాలక సంస్థ రెవెన్యూ అధికారి ఇనాయతుల్లా, సూపరింటెండెంట్ శ్రీనివాసులు, ఇన్స్పెక్టర్లు, శరత్, సందీప్, వంశీదర్ రెడ్డి, కార్తీక్ రెడ్డి, శ్రావణ్, వార్డు సచివాలయ అడ్మిన్ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు

# షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో ఇద్దరు కానిస్టేబుళ్లు సస్పెన్షన్





**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త** కావలి మసునూరు మర్రిచెట్టుసంఘంలోని షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో కావలి రూరల్ పోలీసుస్టేషన్‌లో పనిచేస్తున్న కానిస్టేబుల్స్ ఒట్టికాల రాధాకృష్ణ (పి.సి.నెంబరు 2811), జ్యోతి అయోధ్య (పి.సి.నెంబరు 2634)లను సస్పెండ్ చేసినట్లు మంగళవారం కావలి డీఎస్పీ పి.శ్రీధర్ తెలిపారు. షేర్‌ట్రేడింగ్ మనీస్కామ్‌లో దాదాపు 17 మంది ప్రమోటర్లు ఉన్నారు. వారిలో కానిస్టేబుళ్లు రాధాకృష్ణ, అయోధ్యలు వారి భార్యలు ఈ స్కామ్‌లో ప్రమోటర్లుగా ఉన్నట్లు ప్రచారం సాగింది. ఈ షేర్‌ట్రేడింగ్ స్కామ్‌లో దాదాపు 100 కోట్లరూపాయల పైచిలుకు కుచ్చుటోపీ పెట్టడంతో లబోదిబోమన్నారు. బాధితులు కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డిని ఆశ్రయించడంతో ఈ స్కామ్ గుట్టు రట్టయింది. పోలీసులే ఈ స్కామ్‌లో ప్రధానభూమిక పోషించడంతో పెద్దదుమారమే అయింది. కావలి నియోజకవర్గంలో ఏ ఒక్కరూ మోసానికి, దగాకు గురికాకూడదని, తాను ఎమ్మెల్యేగా కావలికి కాపుకాస్తున్నానని దగుమాటి వెంకటకృష్ణారెడ్డి పదేపదే చెప్పడం తెలిసిందే. ఈ నేపథ్యంలో జరిగిన మోసంపై ఎమ్మెల్యే దగుమాటి షేర్‌ట్రేడింగ్ నిర్వాహకులపై చాలా సీరియస్‌గా ఉన్నట్లు తెలుస్తుంది. దీంతో ఎమ్మెల్యే పోలీసు యంత్రాంగాన్ని పురమాయించడంతో ఈ గుట్టురట్టు చేయడంలో ఈ ఇద్దరు కానిస్టేబుళ్ల భాగోతం బట్టబయలైంది. దీంతో కావలి డీఎస్పీ పి.శ్రీధర్ సూచనలమేరకు జిల్లా ఎస్పీ ఈ ఇద్దరు కానిస్టేబుళ్లను సస్పెన్షన్ చేశారు. ఈ ట్రేడింగ్ నిర్వాహకుడు సుభాని పోలీసుల అదుపులో ఉండగా మిగిలిన ప్రమోటర్లకోసం పోలీసులు గాలింపుచర్యలు చేపట్టినట్లు విశ్వసనీయ సమాచారం. శ్రీపొట్టిశ్రీరాములు నెల్లూరుజిల్లాలోని పోలీసు యంత్రాంగంలో ఈ సస్పెన్షన్ హాట్‌టాపిక్‌గా మారింది.

# రైతు గుర్తింపు సంఖ్య అనేది చాలా కీలకం



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మం డలంలోని పంచేడు రైతు సేవా కేంద్రంలో రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్‌రిజిస్ట్రీ) గురించి స్పెషల్ డ్రైవ్‌ను నిర్వహించడం జరిగింది. జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్య వాణి మాట్లాడుతు రాష్ట్రంలోని భూమి గల ప్రతి రైతులకు ఒక ప్రత్యేక రైతు గుర్తింపు సంఖ్యను ఇవ్వడం ద్వారా వ్యవసాయ సేవలను సులభతరం చేసి పారదర్శకంగా మరింత అందుబాటులోకి తీసుకొని రావడం ఈకార్యక్రమం యొక్క ఉద్దేశమని అన్నారు. రైతు గుర్తింపు సంఖ్య అనేది రైతు రిజిస్ట్రీ పోర్టల్‌లో నమోదు చేసి తర్వాత భూమిగల ప్రతి రైతుకు కేటాయించబడే ప్రత్యేక గుర్తింపు సంఖ్య ప్రభుత్వ పథకాలు సబ్సిడిలు, ఇతర వ్యవసాయ సంబందిత సేవలను పొందడానికి ఈ సంఖ్య అధికారిక గుర్తింపుగా పని చేస్తుందని అన్నారు. రైతుకు చేకూరే ప్రయోజనాలు ఈ విశిష్ట సంఖ్య అర్హులైన భూమిగల రైతులు గుర్తిం చడంలో తోడ్పడుతుందని అన్నారు. వారికి ప్రభుత్వం నుండి వచ్చే వివిధ సబ్సిడీలు, పంట భీమా వంటి ప్రయోజనాలు పొందేలా చూస్తుందని చెప్పారు. ప్రభుత్వం అందించే పథకాలు నిరవధికంగా పొందేందుకు ఈ సంఖ్య ఉపయోగపడుతుందని అన్నారు. పిఎం కిసాన్ చెల్లింపులు, అన్నదాత సుఖీభవ పంటల భీమా, పంట రుణాలపై వడ్డీ రాయితీ, సూక్ష్మ పోషకాలు సూక్ష్మ సేద్యంపై రాయితీ పంట రుణాలు పెట్టుబడి సాయం తదితర పథకాలు నేరుగా పొందే వీలు కలుగుతుందని ఆమె తెలిపారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.సురేంద్రరెడ్డి, ఏఈఓ ఎస్.ఇందు వీఏఏకె సుజాత, మాజీ వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి రైతులు పాల్గొన్నారు.

# గ్రామాల్లో రోగులకు ప్రాధమికచికిత్స చేసేవ్యక్తి ఆర్ఎంపి డాక్టర్



**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త** గ్రామసీమల్లో ఏ వ్యక్తికైనా ఆరోగ్యపరంగా ఇబ్బందులువస్తే మొట్టమొదట ప్రాధమిక చికిత్స చేసేవ్యక్తి ఆర్ఎంపి డాక్టర్లు అని కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి తెలిపారు. ప్రతి ఆర్ఎంపి వైద్యుడికి తాను అండగా ఉంటానని ఎమ్మెల్యే దగుమాటి హామీ ఇచ్చారు. కావలి పట్టణం మన్నెంగోపాలకృష్ణారెడ్డి కళ్యాణమండపంలో మంగళవారం భారత్ రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ వెల్‌ఫేర్ అసోసియేషన్ గ్రామీణ వైద్యులు ఆత్మీయ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సమావేశంలో కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఎమ్మెల్యేకు ఆర్ఎంపి వైద్యులు దుశ్శాలువాతో సత్కరించి, పుష్పగుచ్ఛం అందచేసి, ఘన స్వాగతం పలికారు. నూతనంగా అసోసియేషన్‌లో సభ్యత్వం తీసు కున్న సభ్యులకు ఎమ్మెల్యే చేతులమీదుగా సర్టిఫికెట్లు అందచేశారు. ఈ సందర్భంగా కావలి ఎమ్మెల్యే దగు మాటి మాట్లాడారు. ఆర్ఎంపి వైద్యులు గ్రామల్లోఉంటూ కుల, మతాలకతీతంగా ప్రతిఒక్కరికి అందుబా టులోఉండి ప్రజలకు వైద్యసేవలు చేస్తారన్నారు. గ్రామస్తులు వ్యాధులబారిన పడినవెంటనే ఆర్ఎంపిలు ప్రాధమికచికిత్స చేస్తారన్నారు. అయితే, ఈ ప్రాధమికవైద్యం అందించి మెరుగైన వైద్యంకోసం పట్టణాలకు పంపిస్తారన్నారు. రాత్రిపగలూ అన్న తేడా లేకుండా ఏ సమయంలోనైనా చికిత్స అందించే మొదటివ్యక్తి ఆర్ ఎంపి వైద్యులని కితాబిచ్చారు. యూనియన్లతో సంబంధంలేకుండా ప్రతి ఆర్ఎంపి వైద్యుడికి తాము అండగా ఉంటామన్నారు. ప్రభుత్వంనుంచి కూడా ఆర్ఎంపి వైద్యులకు సహాయసహకారాలు అందేలా చూస్తామన్నారు. ఏసమస్యవచ్చినా నేరుగా తన దగ్గరకు వచ్చి పరిష్కరించుకోవచ్చునన్నారు. ప్రజలకు నిత్యం అందుబాటులో ఉంటానన్నారు. అభివృద్ధే ధ్యేయంగా పెట్టుకునిఅహర్నిశలు పాటుపడుతున్నానన్నారు. కావలి ని కనకపట్నం చేస్తానని ఎమ్మెల్యే తెలిపారు. టిడిపినేత బుర్లా శ్రీధర్‌రెడ్డి, ఆర్ఎంపిలు పాల్గొన్నారు

# సీఎం చంద్రబాబు సభకు స్థల పరిశీలన



**కందుకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా ఈనెల 15వ తేదీన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కందుకూరు విచ్చేయుచున్న సందర్భంగా పట్టణంలో మార్కెట్ యా ర్డు స్థలాన్ని ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వ రరావు అధికారులతో కలిసి పరిశీ లిం చారు. అధికారులకు పలుసూచనలు అందజేశారు.

# రాష్ట్ర అభివృద్ధి టీడీపీతోనే సాధ్యం: ఎమ్మెల్యే



**సైదాపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధి తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వెంకటగిరి నియో జకవర్గ ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. సైదాపురం మండలంలో పల్లెపండుగ పథకం కింద చేపట్టిన పలు అభివృద్ధి పనులను మంగళవారం ఆయ న ప్రారంభించారు. ముందుగా వేములచేడు పంచాయతీలో రూ.18లక్షలతో చేపట్టిన ఎన్టీఆర్ సురక్షిత తాగునీటి పథకం ప్రారంభించి నల్లబట్లపల్లి గ్రామంలో సుబ్బయ్య గిరిజన కాలనీలో సీసీ రోడ్లు, కమ్మవారిపల్లి గ్రామంలో రూ.37లక్షల నిధులతో స్మశానం, రోడ్డు, సీసీ రోడ్డు, షెల్టర్‌ను ప్రారంభించారు. అనంతరం కమ్మవారిపల్లి గ్రామంలో సమావేశం ఏర్పాటు చేసి పొదుపు సంఘాల సభ్యులకు రుణాల చెక్కులను పంపిణీ చేసి సైదాపురం గ్రామంలో రూ.10లక్షలతో సీసీ రోడ్లు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ మాట్లాడుతూ మండలంలో సుమారు రూ.65లక్షల నిధులతో వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనులు ప్రారంభించడం జరిగిందని తెలిపారు. రాష్ట్రంలో గ్రామీణ ప్రాంతాలు అభివృద్ధి చెందాలంటే టీడీపీతోనే సాధ్యమని ఆయన తెలిపారు. గత ప్రభుత్వం అభివృద్ధిని మరిచిందని, కూటమి ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీలను నెరవేర్చి ప్రజల ఆశీస్సులు పొందుతున్నామని అన్నారు. ముఖ్యంగా ఎన్నికల సమయంలో తన కోసం కష్టపడిన నాయకులకు మొదటి ప్రాధాన్యత ఇవ్వడం జరుగుతుందని అన్నారు. ఈ ఆర్థిక సంవత్సరంలో బ్యాంకు లింకేజీ ద్వారా మండలంలోని మొత్తం 721 సంఘాలకు రూ.34.71కోట్ల ఉమెన్‌లిడ్ ఎంటర్‌ప్రైజెస్ సంఘం సభ్యులకు వ్యక్తిగత రుణాలుగా 242 మంది సభ్యులకు రూ.5కోట్ల 5వేలు ఈ ఆర్థిక సంవత్సరంలో ఇవ్వడం జరిగిందని ఆయన అన్నారు. గుంతలులేని రోడ్లు నిర్మాణాలు చేపట్టడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ పురుషోత్తం శివకుమార్, తహశీల్దార్ రమాదేవి, మండల టీడీపీ అధ్యక్షులు కట్టా మోహన్‌కృష్ణారెడ్డి, టీడీపీ సీనియర్ నాయకులు కొండూరు సుబ్రహ్మణ్యం రాజు, పెమ్మసాని దిలీప్‌చౌదరి, కేపీ రాజు, కీర్తిపాటి రాజశేఖర్‌రాజు, అమ్మినేని సుబ్రహ్మణ్యం నాయుడు, జడ్పీటీసీ సభ్యులు చిత్తలూరి పోలయ్య, సర్పంచ్ జనార్ధన్‌రాజు, వరదబండి వెంకటేశ్వర్లురెడ్డి, పార్ధసారధినాయుడు, వెంకటేశ్వరనాయుడు, వరిగొండ్ల సురేంద్ర, మండల శాఖ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# అవగాహన తోనే కృష్టువ్యాధి నివారణ



**నెల్లూరు, ఫి బ్రవరి11ప్రభా తవార్త–విద్య** అవగాహనతోనే కృష్టు వ్యాధి నివారణ సాధ్యమౌతుందని డాక్టర్ ఖాధర్‌వలీ పేర్కొన్నారు. స్పర్ శ్ అవగాహన కార్యక్రమంలో భాగంగా మంగళవారం నగరంలోని స్థానిక సంతపేట ఆదర్శ పాఠశాలలో విద్యార్థులకు సదస్సును నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు కృషు ్వ్యాధిని ముందుగా గుర్తించటం సరైన సమయంలో మందులు వాటడం ద్వారా అంగవైకల్యంను జయించవచ్చని తెలిపారు. ఈ వ్యాధిసోకిన వారికి అన్నీ వైద్య కేంద్రాల్లో మందులు ఉచితంగా అందించటం జరుగుతుందన్నారు. అవగాహన తోనే కుష్టురహిత సమాజం నిర్మితమవుతుందన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం శ్రీనివాసులు, డిపిఎంఓ సుబ్బయ్య, రమణారెడ్డి, సిఓ తిరుపతయ్య, హసీనా, నాగలక్ష్మి, భవాని, జ్యోతి, తదితరులు పాల్గొన్నారు.

## ఈపంట నమోదు తప్పనిసరి




**కోవూరు, ఫిబ్రవరి 11ప్రభాతవార్త :** వ్యవసాయం సాగుచేసే ప్రతి రైతు ఈ పంట నమోదు చేసుకోవాలని సహాయ వ్యవసాయ సంచాలకులు సుజాత తెలిపారు. కోవూరు మండలం పడుగుపాడు గ్రామంలో మంగళవారం పొలం పిలుస్తోంది కార్యక్రమంలో భాగంగా రైతులకు పలు విషయాలపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ నెల 14వ తేది నెల్లూరులోని వ్యవసాయ పరిశోధన స్థానంలో కిసాన్ మేళా జరుగుతుందని ఈ మేళాకు రైతులందరూ హాజరై ఆధునిక వంగడాల ప్రదర్శన , ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని పొందాలన్నారు. ఈ రిజిస్ట్రేషన్ ప్రక్రియ గ్రామ వ్యవసాయ సహాయకులు మాత్రమే చేస్తారని, రైతులు ఎవరైనా ఓటీపీ అడిగితే చెప్పవద్దన్నారు. ప్రస్తుతం మీ సేవా కేంద్రాల్లో కూడా ఈ సదుపాయం ప్రస్తుతానికి ఇవ్వలేదన్నారు. ప్రతి రైతు వారి వారి పరిధిలో ఉన్న రైతు సేవా కేంద్రానికి వెళ్లి గ్రామ వ్యవసాయ సహాయకులకు తగు సమాచారాన్ని ఇచ్చి రిజిస్ట్రేషన్ చేయించుకుని యునిక్ నెంబర్ పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయాధికారిణి ఇందిరావతి, గ్రామ వ్యవసాయ సహాయకులు మౌనిక, బ్యాంక్ ఫీల్డర్ రవిశంకర్, రైతులు ఉన్నారు.

## సామాజిక సేవలో జోయాలుక్కాస్



**కోవూరు, ఫిబ్రవరి 11ప్రభాతవార్త :** ప్రముఖ నగల దుకాణమైన జోయాలుక్కాస్ సామాజిక సేవా కార్యక్రమంలో భాగంగా పాఠశాలకు భారీ స్థాయిలో ఆరు గోడ గడియారాలు అందజేయడం అభినందనీయమని పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలకు మంగళవారం జోయాలుక్కాస్ సంస్థ ఆరు పెద్ద గోడ గడియారాలు అందజేశారు. ఈ సందర్భంగా బ్రాంచ్ మేనేజర్ పి. సరేష్ మాట్లాడుతూ తమ యాజమాన్యం సూచనల మేరకు ఈ పాఠశాలకు వీటిని అందజేయడం జరిగిందన్నారు. ఇప్పటికే తమ సంస్థ ద్వారా పలు సామాజిక సేవా కార్యక్రమాలు చేపట్టడం జరిగిందన్నారు. అనంతరం ప్రధానోపాధ్యాయినికి గడియారాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, జోయాలుక్కాస్ సంస్థ ఉద్యోగులు సుదేష్, సృజన్, దేవి, తదితరులు ఉన్నారు.

## పండిట్ దీనదయాళ్‌కు ఘన నివాళులు



**కోవూరు, ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** ప్రపంచంలో ఏ దేశంలో కూడా ఏకాత్మత మానవతా సిద్ధాంతం ఒక్క బీజేపీలో మాత్రమే ఉందని వ్యక్తిత్వ ప్రయోజనాల కన్నా సమాజ హితమే ముఖ్యమని ప్రబోధించేదే ఈ సిద్ధాంతమని బీజేపీ మండల పార్టీ అధ్యక్షుడు పి. సుబ్బారావు, పేర్కొన్నారు. కోవూరులోని భారదీయ జనతా పార్టీ కార్యాలయంలో మంగళవారం జనసంఘ్ సిద్ధాంత కర్త పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ 57వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అంత్యోదయ విధానాన్ని రూపొందించి ప్రపంచంలోనే అతిపెద్ద పార్టీగా అవతరించిన బీజేపీకి పటిష్ఠ పునాదులు వేసిన మహనీయుడు ఆయనే అన్నారు. భౌతిక వాద సిద్ధాంతాలను మనిషిని ఆర్థిక జీవిగా మాత్రమే పరిగణించి అతని భౌతిక అవసరాలను తీరిస్తే సరిపోతుందని భావించడమేనని అప్పట్లోనే ఆ మహనీయుడు విశ్లేషించారన్నారు. సమాజ హితమే ముఖ్యమని ప్రబోధించే సిద్ధాంతం అన్ని రాజకీయ పార్టీల సిద్ధాంతాల కంటే శ్రేష్టమైనదన్నారు. ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు కె. శివశంకర్, కె. మురళి, బి. మల్లి, డి. శ్రీనివాసులు, కె. శివకుమార్, సీహెచ్ శివయ్య, రవి, వెంకటేశ్వర్లు, వంశీ, కనకారావు, తదితరులు ఉన్నారు.

## స్త్రీనిధి రికవరీపై ప్రత్యేక దృష్టి సారించాలి



**కోవూరు, ఫిబ్రవరి 11ప్రభాతవార్త :** కోవూరులోని సంఘమిత్ర కార్యాలయ సమావేశ మందిరంలో మంగళవారం కోవూరు మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన వీవోఏలతో స్త్రీనిధి రికవరీపై ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా స్త్రీనిధి ఏజీఎం కామాక్షయ్య మాట్లాడుతూ ఇప్పటివరకు కోవూరు మండలంలో స్త్రీనిధి రుణాలు 7 కోట్లు లక్ష్యంగా ఉండగా.. ఇప్పటివరకు 6.5 కోట్లు రుణాల రూపేనా ఇవ్వడం జరిగిందన్నారు. మొత్తం 1285 గ్రూపులకు ఈ రుణాలు అందజేయడం జరిగిందన్నారు. ప్రస్తుతం 1.6 కోట్లు స్త్రీనిధికి సంబంధించిన మొండి బకాయిలు ఉన్నాయని, వాటిని సంబంధిత వీవోఏలు ప్రత్యేక దృష్టి సారించి సకాలంలో వాటిని వసూలు చేసేలా తగు చొరవ తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగా వీవోఏల వారీగా పనితీరుపై సమీక్షించారు. ఈసమీక్షలో స్త్రీనిధి మేనేజర్ మేరీ, ఏపీఎం సుబ్బరాజు, సీసీలు రాజశేఖర్, చైతన్యబాబు, రాము, శోభ, వీవోఏలు ఉన్నారు.

## మార్చి నెలాఖరులోగా నూరుశాతం పూర్తికావాలి



**కోవూరు, ఫిబ్రవరి 11ప్రభాతవార్త :** కోవూరు మండలంలోని గ్రామాల్లో గృహ నిర్మాణాలు మరింత వేగవంతం చేసి మార్చిలోగా సంబంధిత గ్రామ సచివాలయ ఉద్యోగులకు ఇచ్చిన లక్ష్యాలను నూరుశాతం పూర్తిచేసేలా ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎంపీడీవో శ్రీహరిరెడ్డి అన్నారు. కోవూరులోని ఎంపీడీవో కార్యాలయంలో మంగళవారం మండలంలోని అన్ని గ్రామాలకు సంబంధించిన ఇంజనీరింగ్ అసిస్టెంట్లు వర్క్ ఇన్‌స్పెక్టర్లతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లబ్దిదారులకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించి మార్చి నెలాఖరులోగా ఇచ్చిన లక్ష్యాలు పూర్తి కావాలన్నారు. ఈ విషయంలో నిర్లక్ష్యం వహించే వారిపై తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. ఈ సమీక్షలో గృహ నిర్మాణ శాఖ ఏఈ మాధవయ్య, వర్క్ ఇన్‌స్పెక్టర్లు, ఇంజనీరింగ్ అసిస్టెంట్లు ఉన్నారు.

## చదువుతో పాటు క్రీడలు అవసరం



**కోవూరు, ఫిబ్రవరి 11ప్రభాతవార్త :** ప్రభుత్వ పాఠశాలలో చదివే విద్యార్థులు చదువుతో పాటు క్రీడల పట్ల కూడా దృష్టి సారిస్తే వారిలో మానసిక మేధస్సు మరింత పెరుగుతుందని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు నరసింహులురెడ్డి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలలో మంగళవారం ఇటీవల బాక్సింగ్‌లో చాంపియన్ షిప్ సాధించిన విద్యార్థుల అభినందన సభ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను పెద్దగా చదువుకోలేదని, కనుకనే తనకు చదువు విలువ తెలిసిందన్నారు. ప్రతి విద్యార్థి పదవ తరగతిలో మంచి ఫలితాలు సాధించి పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. ప్రస్తుతం పరీక్షలకు ఉన్నది కొద్ది సమయమే అని, ఈ సమయాన్ని పూర్తిగా సద్వినియోగం చేసుకుని తల్లిదండ్రుల ఆశయాలకు అనుగుణంగా ఉత్తమ ఫలితాలు సాధించాలన్నారు. మంచి ఫలితాలు సాధించిన ప్రతి విద్యార్థి ప్రోత్సాహక నగదు బహుమతిని కూడా తాను అందజేస్తానని విద్యార్థినుల హర్షధ్వానాల మధ్య ప్రకటించారు. పాఠశాల విద్యార్థుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాలను వెలికి తీసేలా చొరవ చూపిన పాఠశాల ఫిజికల్ డైరెక్టర్ దేవిక రాణిని ఈ సందర్భంగా అభినందిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా సమావేశానికి వచ్చిన అతిథులను పాఠశాల యాజమాన్యం శాలువాతో సత్కరించి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు శ్రీలత, పడుగుపాడు సొసైటీ చైర్మన్ మల్లికార్జునరెడ్డి, పాఠశాల ప్రధానోపాధ్యాయిని ఝాన్సీ రాణి, ప్రముఖ వ్యాపారవేత్త సి. వెంకట సుబ్బయ్య, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

## విద్యుత్ సమస్యలతో అల్లాడుతున్నాం



**– మాపై దయ చూపండి**

**కోవూరు, ఫిబ్రవరి 11ప్రభాతవార్త :** కోవూరు పంచాయతీ పరిధిలోని గుమ్మలదిబ్బ కొత్త కాలనీలో గత సంవత్సరాలుగా విద్యుత్ స్తంభాలు లేక కర్రలపైన, ఇనుప రాడ్ల మీద వైర్లతో విద్యుత్ సరఫరా ఇళ్లకు తీసుకుంటున్నామని, ఈ ప్రాంతంలో విద్యుత్ స్తంభాలు ఏర్పాటు చేయాలంటూ ఆ ప్రాంత మహిళలు మంగళవారం కోవూరు ట్రాన్స్‌కో ఏఈకి కార్యాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా పలువురు మహిళలు మాట్లాడుతూ గత సంవత్సరాలుగా తాము స్తంభాల ఏర్పాటుకు కాళ్లు అరిగేలా తిరుగుతున్నా ఎవరూ పట్టించుకోలేదన్నారు. పంచాయతీ ఆఫీస్‌కు పోతే కరెంటు ఆఫీస్‌కు.. కరెంటు ఆఫీస్‌కు పోతే ఎంపీడీవో ఆఫీస్‌కు వెళ్లాలని చెబుతున్నారని ఈ సందర్భంగా వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా తమ బాధలను పరిశీలించి కోవూరు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతిరెడ్డి స్తంభాల ఏర్పాటు చొరవ చూపాలని మహిళలు కోరుతున్నారు. ఈ విషయమై ట్రాన్స్‌కో ఏఈ మాట్లాడుతూ విద్యుత్ స్తంభాలు సంబంధించిన అంచనాలు వేసి పంపడం జరిగిందని, త్వరలోనే వాటిని ఏర్పాటు చేసేలా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

## బాలామృతంలో అనేక పోషకాలు



**కోవూరు, ఫిబ్రవరి 11ప్రభాతవార్త :** కోవూరు ఐసీడీఎస్ ప్రాజెక్టు పరిధిలో పైలెట్ ప్రాజెక్టుగా ఎంపిక చేసిన పెళ్లకూరు కాలనీలోని అంగన్‌వాడీ కేంద్రం-2కు అక్షయ పాత్ర ఫౌండేషన్ ద్వారా సరఫరా చేసిన బాలామృతంపై గర్భవతులకు, బాలింతలకు అవగాహన కల్పించే కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కోవూరు ప్రాజెక్టు సీడీపీవో జ్యోతి మాట్లాడుతూ ఇప్పటివరకు ఈ బాలామృతం ప్రభుత్వం ద్వారా సరఫరా అయ్యేదని, ప్రస్తుతానికి అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మరిన్ని పోషకాలు కలిపిన బాలామృతాన్ని అందిస్తున్నారన్నారు. ప్రతి తల్లి 7 నెలల నుంచి 3 సంవత్సరాల వయస్సు గల పిల్లలకు ప్రతి రోజూ ఈ బాలామృతం పెట్టడం వలన వారిలో ఎదుగుదల బాగుంటుందన్నారు. అదేవిధంగా వారిలో పోషకాహార విలువలు మరింత పెంచేందుకు ఈ బాలామృతం ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు. అనంతరం బాలింతలకు అక్షయపాత్ర పౌండషన్ ద్వారా వచ్చిన బాలామృతాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఐసీడీఎస్ సూపర్‌వైజర్ రాధిక, అంగన్‌వాడీ కార్యకర్త ముత్యాలమ్మ, తదితరులు ఉన్నారు.

## క్రీడలు విద్యార్థులకు ఆరోగ్యం ఓవెల్ స్కూల్ డీజీఎం శ్రీనివాసులు



**కొడవలూరు (విడవలూరు), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని నార్త్ రాజుపాలెం బుచ్చి క్రాస్ రోడ్డులో ఉన్న ఓవెల్ 18 సిబియఇ పాఠశాలలో జోయస్ కప్ సంబరాలు ఓవెల్ గ్రూప్ పాఠశాల డిజిఎమ్ శ్రీనివాసులు ఆధ్వర్యంలో జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జోయష్ కప్ సంబరాలు మంగళవారం నుండి 20వ తేదీ వరకు నిర్వహిస్తాం ప్రతి విద్యార్థిని, విద్యార్థులు విద్యా బోధనతో పాటు ఉత్సాహంగా క్రీడల్లో పాల్గొని ఆరోగ్యంగా ఉండడమే కాకుండా ఉన్నత స్థాయికి ఎదగాలన్నారు. అనంతరం ఓవెల్ ఇండియా, సిబి యఈ ప్రిన్సిపల్‌లు వంశీకృష్ణ, సురేష్‌లు మాట్లాడుతూ క్రీడలు విద్యార్థుల సాధికారోగ్యానికి మానసిక ఉల్లాసానికి నాయకత్వం ప్రతిభకు సామాజిక చైతన్యానికి మానసిక ఒత్తిడిని తగ్గించడానికి క్రీడల యొక్క ప్రాముఖ్యత అని వివరించి తెలిపారు. అంతకముందు జ్యోతి ప్రజ్వలనతో సంబరాలు జరుపుకుని విద్యార్థుల తల్లిదండ్రులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ ఆర్ వేణు, సీఈవో ఆర్ ప్రమీల, జిఎం మహదేవన్, ఈ డి వి. బాబు, ఏజీఎం సునీల్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలి



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** మండలంలోని ఆలూరుపాడు, తలమంచి, యల్లయపాలెం గ్రామాలలో పొలం పిలుస్తుంది కార్యక్రమం ఆత్మ పిడి శివన్నారాయణ, కెవికె శాస్త్రవేత్త విజయకుమార్ ఆధ్వర్యంలో నిర్వహించారు. రైతుల వరి పొలాలను పరిశీలించి రైతులకు సూచనలు సలహాలు ఇచ్చారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో ముఖ్యంగా భూమి కలిగిన రైతు రైతు విశిష్ట సంఖ్య నమోదు చేసుకోవాలని తెలిపారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ద్వారా వచ్చి పథకాలు (పీఎం కిసాన్, అన్నదాత సుఖీభవ) రాయితీలు, పెట్టుబడి మరియు ఎరువుల రాయితీలు, పంటల బీమా, పంటలకు కనీస మద్దతు ధర, పంటల రుణాలు తదితర వాటికి ఈ విశిష్ట సంఖ్యను ప్రామాణికంగా తీసుకుంటారని తెలియజేశారు. సొంత భూమి గల రైతులు వెంటనే మీ గ్రామంలోని రైతు సేవా కేంద్రం వద్ద రైతు విశిష్ట సంఖ్య నమోదు కోసం పట్టాదారు పాసుపుస్తకం లేదా 1 బి, ఆధార్ జిరాక్స్, ఆధార్ నెంబర్ కు లింక్ అయినా ఫోన్ తీసుకువెళ్లాలన్నారు. మండల వ్యవసాయ అధికారిని సిహెచ్ శ్రీలక్ష్మి, ఏఈఓ పి.వెంకట్రావు, వి ఏఏ ఉమా మహేష్, ఎన్ .ప్రసాద్, కె.వి.పృథ్వి రైతులు తదితరులు పాల్గొన్నారు.

## విఓఏలకు ఆర్థిక లావాదేవిలపై శిక్షణ



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త :** బుచ్చిరెడ్డిపాళెం మండల సమాఖ్య నందు విఓఏలకు ఎన్ఆర్ఎల్ఎం-ఎల్ఒకె ఒఎస్ యాప్ నందు ఆర్థిక లావాదేవిల నిర్వహణపై శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమం ఎపిఎం శ్రీదర్ నేతృత్వంలో నిర్వహించారు. ఈకార్యక్రమంలో టిఒటిలు హరి, వెంకటరమణ, సిసిలు రంజిత్, హరికృష్ణా, అకౌంటెంట్ కావ్య, విఓఏలు పాల్గోన్నారు.

## వాహనాలు నడిపేటపుడు శ్రద్ధ వహించి నడపాలి



**కావలిరూరల్, ఫిబ్రవరి10 ప్రభాతవార్త :** వాహనాలు నడిపేటపుడు రహదారి భద్రతా ప్రమాణాలు పాటిస్తూ ఎటువంటి ప్రమాదాలు జరగకుండా శ్రద్ధ వహిస్తూ నడపాలని కావలి మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందరరావు తెలియచేశారు. కావలి పట్టణంలోని శ్రీసాయి డిగ్రీకళాశాలనందు మంగళవారం జాతీయ భద్రతా మాసోత్సవాల సందర్భంగా ఆటో యజమానులకు, ఆటో డ్రైవర్లకు రహదారి భద్రతా ప్రమాణాలపై అవగాహన సదస్సు ఏర్పాటుచేయడం జరిగింది. తగిన సూచనలు, సలహాలు ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా మోటార్ వెహికల్ ఇన్స్‌పెక్టర్ సుందరరావు మాట్లాడారు. సెల్‌ఫోన్‌లో మాట్లాడుతూ వాహనాలు నడపడం అత్యంత ప్రమాదకరమని ఆ విధంగా నడిపినఎడల మోటారువాహన చట్టం ప్రకారం జరిమానాలు 15వందల నుండి 2వేల రూపాయలవరకు విధించడం జరుగుతుందని లేదా డ్రైవింగ్ లైసెన్సు తాత్కాలికంగా రద్దుచేయడం జరుగుతుందని తెలియచేశారు. మద్యంసేవించి వాహనాలు నడపరాదని ఆ విధంగా నడిపిన ఎడల మోటారు వాహనచట్టం ప్రకారం 6 నెలలవరకు జైలుశిక్ష విధించడం జరుగుతుందని తెలియచేశారు. వాహనాలను అతివేగంగా నడపరాదని ఆ విధంగా నడిపినట్లయితే మోటారు వాహనచట్టం ప్రకారం జరిమానా, జైలుశిక్ష విధించడం జరుగుతుందని తెలియచేశారు. పరిమితికిమించి ఆటోలో ప్రయాణించరాదని ఆ విధంగా ప్రయాణిస్తే వాహనచట్టం ప్రకారం జరిమానా లేదా పర్మిట్‌పై చర్యతీసుకోవడం జరుగుతుందని తెలియచేశారు. ఈ కార్యక్రమంలో కావలి టూటౌన్ ఎస్ఐ గౌస్‌బాష, అసిస్టెంట్ మోటార్‌వెహికల్ ఇన్స్‌పెక్టర్లు కరుణాకరన్, లక్ష్మిబాయి, శ్రీసాయిడిగ్రీకళాశాల కరస్పాండెంట్ రమణారెడ్డి, ఆటోడ్రైవర్లు, ఆటో యజమానులు పాల్గొన్నారు.

## కొమ్మలేరు వాగులో ప్రమాదవశాత్తు పడి ఇంజనీరింగ్ విద్యార్థి మృతి



**అనంతసాగరం, ఫిబ్రవరి11, ప్రభాతవార్త:** మండలంలోని శంకరనగరం గ్రామంలో కొమ్మలేరు వాగులో ప్రమాదవశాత్తు కాలుజారిపడి ఇంజనీరింగ్ విద్యార్థి ఉప్పలపాటి ఆకాష్(21) మంగళవారం మృతిచెందాడు. ఆకాష్ సొంతగ్రామమైన శంకర్‌నగరం. ఆర్ఎస్ఆర్ ఇంజనీరింగ్ కాలేజీలో ఫైనల్‌ఇయర్ ఇంజనీరింగ్ చదువుతున్నాడు. కొమ్మలేరు వాగులో తన తల్లి బురదలో కూరుకొని పోతుండగా తల్లిని రక్షించాడు. కొమ్మలేరు వాగు దాటుతుండగా ప్రమాదవశాత్తు కాలుజారి పడిపోయాడు. తల్లి శోభ కొడుకు కాలుజారిపడిపోయిన విషయాన్ని గ్రామస్తులకు తెలపడంతో యువకులు వాగులో కి దూకి గాలించి పైకి తీసుకురాగా ఆకాష్ అప్పటికే మృతిచెంది ఉన్నాడు. తన కొడుకు తన ఎదుట చనిపోవడంతో ఆతల్లి ఆప్రాంతమంతా రోదనతో వెల్లువెత్తింది. చుట్టుప్రక్కనున్న గ్రామ ప్రజలు ఆకాష్ మృతితో కన్నీటిపర్యంతమయ్యారు. శంకరనగరం మాజీ సర్పంచ్ శాఖమూరి వెంకటేశ్వర్లు నాయుడు, నెల్లూరు పార్లమెంట్ తెలుగుయువత కార్యనిర్వాహక కార్యదర్శి కమ్మ ప్రభాకర్‌నాయుడులు మృతుడి ఆకాష్ మృతిపట్ల తీవ్ర దిగ్భ్రాంతిచెందారు. వారి కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు.

## అధ్యాపకులు ఆటలపోటీల్లో పాల్గొనాలి



**కావలిరూరల్, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** దైనందిన యాంత్రిక జీవితంనుంచి కొంత మార్పు, ఊరట, ఉత్సాహం రావాలంటే అధ్యా పకులు ఆటలపోటీల్లో పాల్గొనాలని విశ్వోదయ విద్యాసంస్థల రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి తెలియచేశారు. విక్రమసింహపురి యూనివర్సిటి పరిధిలో డిగ్రీ, పిజి కళాశాలల అధ్యాపక బృందానికి విశ్వవిద్యాలయంవారు నెల్లూరులో ఆటలపోటీలు నిర్వహించడం జరిగింది. ఈ పోటీలలో జవహర్‌భారతి కళాశాల అధ్యాపకులు పాల్గొని విజయం సాధించారు. టెన్నిస్ సింగిల్స్ విన్నర్‌గా కళాశాల ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి విజయం సాధించారు. టెన్నిస్ డబుల్స్‌లో డాక్టర్ ప్రసాద్‌రెడ్డి, జువాలజి లెక్చరర్ రమణారెడ్డిలు విజయంసాధించారు. టేబుల్‌టెన్నిస్ సింగిల్స్‌లో రన్నర్స్‌గా ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ప్రసాద్‌రెడ్డి విజయం సాధించారు. టేబుల్‌టెన్నిస్ డబుల్స్‌లో రన్నర్స్‌గా ఫిజికల్ డైరక్టర్ డాక్టర్ ప్రసాదరెడ్డి, కామర్స్ లెక్చరర్ ఎస్‌కె అయూబ్ అహ్మద్‌లు విజయం సాధించారు. మహిళల త్రోబాల్ పోటీలలో మేథమాటిక్స్ లెక్చరర్ అశ్విని, జువాలజి లెక్చరర్ ప్రత్యూషలు విజయం సాధించారు. ఈ విజయం సాధించిన అధ్యాపకులను విశ్వోదయ రెక్టార్ దొడ్ల వినయ్‌కుమార్‌రెడ్డి అభినందించి మాట్లాడారు. అధ్యాపకులు ఆటల్లో పాల్గొనాలని ఆటల్లో పాల్గొన్నందువల్ల జీవితంలో వారుచేసే పనిపట్ల ఉత్సాహం, సృజనాత్మకత పెరుగుతాయని తెలియచేశారు. కళాశాల కరస్పాండెంట్ వి.సుధాకర్‌రెడ్డి, ప్రిన్సిపాల్ డాక్టర్ పి.సుబ్రహ్మణ్యంనాయుడు, స్వయం ఉపాధికోర్సుల సంచాలకులు డాక్టర్ ఆర్.మాల్యాద్రి తదితరులు పాల్గొని గెలుపొందిన అధ్యాపకులను అభినందించారు.

## షేర్‌ట్రేడింగ్ మోసాలకుపాల్పడ్డ సుభానీపై సిబిసిఐడి విచారణ జరపాలి..!

### బిజెపి సీనియర్‌నేత టెలికాం సభ్యుడు బ్రహ్మానందం డిమాండ్




**కావలి, ఫిబ్రవరి11 ప్రభాతవార్త :** షేర్‌ట్రేడింగ్ పేరుతో మోసాలకు పాల్పడ్డ మహ్మద్ సుభానీపై సిబిసిఐడి విచారణ జరిపించాలని బిజెపి సీనియర్‌నేత, జిల్లా టెలికాం అడ్వైజరి కమిటి సభ్యులు కుట్టుబోయిన బ్రహ్మానందం డిమాండ్ చేశారు. మంగళవారం కావలి పట్టణ రైల్వేరోడ్డులోని జర్నలిస్ట్ క్లబ్‌లో బిజెపినేతలు మీడియాసమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కుట్టుబోయిన బ్రహ్మానందం మాట్లాడారు. షేర్‌ట్రేడింగ్ పేరుతో కావలిలో ప్రజలు, వ్యాపారులు, పోలీసులవద్ద నుంచి దాదాపు 100కోట్ల రూపాయలు వసూలుచేసి బోర్డుతిప్పేసిన మహ్మద్ సుభానిపై సిబిసిఐడి విచారణజరిపి నష్టపోయిన బాధితులను ఆదుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. కావలి పట్టణం ముసునూరు మర్రిచెట్టు గిరిజనసంఘం కాలనీలో ఒక సంస్థను నెలకొల్పి అనేకమంది ఏజెంట్లద్వారా ప్రజలవద్దనుంచి కోట్లాదిరూపాయలు వసూలుచేసి మహ్మద్ సుభాని బోర్డుతిప్పేశారన్నారు. పోలీసు ఉన్నతాధికారులు, ప్రభుత్వ అధికారులు సుభానిపై చర్యలుచేపట్టి ప్రజలకు న్యాయం చేయాలన్నారు. ప్రజలుకూడా అత్యాశకు పోవడం ఎంతో బాధాకరమన్నారు. గతంలో అగ్రిగోల్డ్, అక్షయగోల్డ్, పెరల్స్‌వంటి కంపెనీలు ఇలానే ప్రజలనుంచి డబ్బులు కట్టించుకుని కుచ్చుటోపి పెట్టారన్నారు. మరలా ఇటువంటి మోసగాళ్ల మాయలోపడి డబ్బులు పోగొట్టుకోవడం ఎంతో బాధాకరమన్నారు. ఎంతో ఉన్నతవిద్యను అభ్యసించి, ప్రభుత్వ ఉద్యోగం చేస్తూకూడా కొందరు పోలీసుకానిస్టేబుళ్లు ఇటువంటి దగాషేర్‌ట్రేడింగ్ మార్కెట్‌లో ఏజెంట్లుగా చేరి డబ్బులు ప్రజలనుంచి వసూలుచేసి పెట్టుబడులు పెట్టడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇలాంటి మహ్మద్ సుభానిలు మరికొందరుకూడా కావలిలో ఇదేతంతు నిర్వహిస్తున్నారని వారిపైకూడా విచారణజరిపి చర్యలు చేపట్టాలన్నారు. షేర్‌ట్రేడింగ్‌లో పెట్టుబడులుపెట్టి మోసపోయిన వ్యక్తులు మాకు ఫోన్‌చేసి 50లక్షలు కట్టామని, 30లక్షలు కట్టామని మోసపోయామని మాకు న్యాయం చేయాలని కోరుతుంటే ఆశ్చర్యానికి లోనయ్యామన్నారు. ఈ షేర్‌ట్రేడింగ్‌లో పెట్టుబడులుపెట్టి మోసపోయిన బాధితులకు భారతీయజనతాపార్టీ అండగా నిలబడుతుందని తెలిపారు. కావలిలో భారీస్థాయిలో జరిగిన ఈ మోసానికి సంబంధించిన విషయం భారతీయ జనతాపార్టీ పెద్దలకు, కావలి ఎమ్మెల్యే దగుమాటి వెంకటకృష్ణారెడ్డి దృష్టికి తీసుకువెళ్లి బాధితులకు న్యాయం చేస్తామని తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి ఒకటవపట్టణ అధ్యక్షుడు మందా కిరణ్‌కుమార్, ఎస్సీమోర్చ రాష్ట్ర ఉపాధ్యక్షుడు పరుసు వెంకటేశ్వర్లు, పట్టణ ఉపాధ్యక్షులు సుందరశెట్టి సుజి, కోడూరు మురళికృష్ణ, కిసాన్‌మోర్చ పట్టణ అధ్యక్షుడు తూమాటి తిరుపతిస్వామి, యువమోర్చ ప్రధానకార్యదర్శి దేవండ్ల రాకేష్, మణిదీప్, నరసింహతేజ, ఉప్పల ఎల్లయ్య, మేఘనాథ్, తదితరులు పాల్గొన్నారు.

## క్రీమ్ సంస్థ ఆద్వర్యంలో అనాధలకు అల్పాహారం



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డి పాళెం మండలం రేబాల గ్రామంలో క్రీమ్ స్వచ్ఛంద సంస్థ ఆద్వర్యంలో అధ్యక్షులుటి.ఇ బ్రాయిల్ అనాధ్రశమంలో వృద్దులకు అల్పాహారం పంపిణి చేశారు.బ్రెడ్ ప్యాకిట్ టిఫిన్ అందజేశారు. తన 3వకుమార్తె తడిసిన పెర్సిస్ జన్మ దినం సందర్బంగా ఈ కార్యక్రమం నిర్వ హించినట్లు ఆయన తెలి పారు. అంతేకాక తమ కుటుంబంలో ఎవ్వరి పుట్టినరోజు అయినా అనాధ్రశమంలోనే వృద్దులు,అనాధల మద్య జరుపుకుం టామని ఆయన తెలిపారు. అనాధలకు,వృద్దులకు ఇలా అల్పాహారం పెట్టినప్పుడు ఎంతో తృప్తిగా ఉంటుందని అన్నారు. నిర్వాహకులు బత్తల శేషాద్రి, వృద్దులు పాల్గొన్నారు.

## వైసిపి నాయకుడికి మాతృవియోగం

### పరామర్శించిన వైసిపి అధికారప్రతినిధి ప్రసన్న



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని రెడ్డిపాళెంకు చెందిన వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కోటింరెడ్డి రాఘవరెడ్డి మాతృమూర్తి కోటింరెడ్డి వజ్రమ్మ మృతి చెందారు.విషయం తెలిసిన వెంటనే వైసిపి అధికారప్రతినిధి నల్లపరెడ్డి ప్రసన్నకుమార్రెడ్డి రెడ్డిపాళెంకి వచ్చి వజ్రమ్మ పార్థివ దేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళులర్పించారు. వారి కుటుంబస భ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈకార్యక్రమంలో ఆయన వెంట మండల పార్టీ అధ్యక్షులు చెర్లో సతీష్రెడ్డి, వైఎస్ఆర్సిపి సీనియర్నాయకులు కలువబాల శంకర్రెడ్డి, మోర్ల భరత్ తదితరులున్నారు.

## బ్రహ్మోత్సవాలలో కట్టుదిట్టంగా ఏర్పాట్లు చేయాలి

### - రాష్ట్ర పౌర సరఫరా డైరెక్టర్ వేమిరెడ్డి



**కొడవలూరు(విడవలూరు), ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీ ఉదయ కాళేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో భాగంగా మంగళవారం పలు శాఖ అధికారులతో సమీక్ష సమావేశం రాష్ట్ర పౌర సరఫరా డైరెక్టర్ వేమిరెడ్డి పట్టాబి రామిరెడ్డి ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ పోలీస్ శాఖ కట్టుదిట్టమైన బందోబస్తు, ఆరోగ్యం పట్ల వైద్యాధికారులు, విద్యుత్ సరఫరా, అగ్నిమాపక శాఖ, ఆర్ అండ్ బి, ఆర్టీసీ, సురక్షిత తాగునీరు శాఖ, ఇరిగేషన్, హౌసింగ్ శాఖల అధికారులు మండలం గండవరం గ్రామంలో జరుగు నున్న ఉదయ కాళేశ్వర స్వామి బ్రహ్మోత్స వాల్లో ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా అన్ని మౌలిక సదుపాయాలు కల్పించాలని ఆయన సూచించారు.ఈనెల 22 తేదీ నుండి మార్చి 2 వరకు అత్యంత వైభవంగా బ్రహ్మోత్స వాలు అందరూ కలిసికట్టుగా వేడుకలను జరపాలన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తహసీల్దార్ సారంగపాణి, ఆలయ నిర్వహణ అధికారి బండి శాంతయ్య, స్థానిక ఎస్ఐ కోటిరెడ్డి, సూపర్నెంట్ రాంప్రసాద్, ఇరిగేషన్ ఏఈ సురేష్, సర్పంచ్ రాజకుమారి, ఉప సర్పంచ్ మాలకొండయ్య, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ హరిత,యల్లాయ పాలెం ప్రభుత్వ వైద్యాధికారి కామేష్ తదితరులు పాల్గొన్నారు.

## నిద్రలేమితో న్యూరోలాజికల్ సమస్యలు



**నెల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త-వైద్యం** కాలానికి అనుగుణంగా మార్చు కుంటున్న జీవన శైలితో మనిషి తన దేహానికి కావాల్సినంత విశ్రాంతి, తగినంత నిద్ర పోకపోవడంతో న్యూరోలాజికల్ సమస్యలు తలెత్తుతున్నాయని మెడికవర్ ఆసుపత్రి న్యూరాలజీ సీనియర్ వైద్యురాలు దీక్షాంతి నారాయణన్ వెల్లడించారు. మంగళవారం నగరంలోని మెడికల్ ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో దీక్షాంతి నారాయణన్ మాట్లాడుతూ ప్రతి వ్యక్తి పొడిగించిన పని గంటలు, కంప్యూటర్ స్క్రీన్ ముందు ఎక్కువ సమయం గడపడం, ఒత్తిడి నిద్రలేమిలతో రోగాల భారిన పడుతున్నారన్నారు. నిద్రలేమి తాత్కాలికంగా అలసటను మాత్రమే కాకుండా మెదడు ఆరోగ్యాన్ని కూడా తీవ్రంగా ప్రభావితం చేస్తుందని, దీని వల్ల అల్జీమర్స్, పార్కిన్సన్స్ వంటి న్యూరోజెనరేటివ్ వ్యాధుల సోకే ప్రమాదం ఉందని నారాయణన్, న్యూరాలజి కన్సల్టెంట్ డాక్టర్ వైష్ణవిలు పేర్కొన్నారు. నిరంతరం నిద్రలేమి వల్ల మెదడు విషతుల్యాలను నియంత్రించుకోలేక పోతుందన్నారు. తద్వారా మతిమరపు, దారుణమైన మానసిక ఒత్తిడి, డిప్రెషన్, ఆందోళన వంటి సమస్యలకు దారితీస్తుందని వెల్లడించారు. ప్రతిరోజు ఒకే సమయానికి నిద్రపోవడం, లేవడం శరీర ఘడియారాన్ని సమతుల్యం చేస్తుంద న్నారు. మెదడును చురుకుగా ఉంచేందుకు పుస్తకాలు చదవడం, పజిల్స్, ఆడాలని అదే విధంగా ప్రతి రోజు వ్యాయామం చేయడంతో మెదడుకు రక్తప్రసరణను మెరుగుపరిచి నిద్ర నాణ్యతను పెంచుతుందని అన్నారు. ఒమెగా-3, యాంటీ ఆక్సిడెంట్లు ఎక్కువగా ఉండే మధ్యధరా డైట్ మెదడు ఆరోగ్యాన్ని కాపాడుతుందన్నారు. మెదడు ఆరోగ్యాన్ని కాపాడుకోవడానికి నిద్రను ప్రాధాన్యతనిచ్చేలా మన జీవనశైలిని మార్చుకోవాలని వారు సూచించారు.

## మందుల నిల్వలు ఉండేలా చూడాలి



**నెల్లూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త-వైద్యం** జిల్లాలోని పీహెచ్సీలు, అర్బన్ పీహెచ్సీల్లో రోగులకు మందుల కొరత లేకుండా చూడాలని డీఎంహెచ్ఓ డాక్టర్ సుజాత ఫార్మాసిస్టులను ఆదేశించారు. మంగళవారం నుతేపేటలోని జిల్లా వైద్య, ఆరోగ్య శాఖ కార్యాలయంలో ఫార్మాసిస్టులతో సమావేశాన్ని నిర్వహించారు. ఎక్కువగా ఉపయోగించే మందులను దృష్టిలో ఉంచుకుని స్టాక్ను పరిశీలించుకుంటూ సకాలంలో ఇండెంట్ పెట్టి మందులను తెచ్చుకోవాలన్నారు. మందులను నిల్వ ఉంచే గదులపై నిరంతర పర్యవేక్షణ ఉండాలన్నారు. వినియోగించే మందుల వివరాలను ఈ ఔషద నందు ఆన్లైన్లో ఎప్పటికప్పుడు నమోదు చేయాలన్నారు. వ్యాక్సిన్లను తగినంత కూలింగ్లో నమోదు చేయాలన్నారు. వేసవి కాలం వస్తున్నందున వ్యాక్సిన్లపై తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. పిల్లలకు సకాలంలో టీకాలు అందించడంలో ఫార్మాసిస్టులు తగిన స్టాకు నిల్వ ఉంచుకోవాలన్నారు. ఈ సమావేశంలో డీఐఓ డాక్టర్ ఉమామహేశ్వరి, జిల్లా ఏపీడిమిక్ అధికారి డాక్టర్ భాస్కర్, ఎస్ఓ సహన, ఫార్మసి అధికారి రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఇల్లు కూల్చడం అన్యాయం నోటీసులు వెనక్కి తీసుకోవాలి

### - గ్రామస్తులు ఆందోళన నిరసన, ధర్నాతో దద్దరిల్లిన విడవలూరు
### - పోలీసులు జోక్యంతో ధర్నా విరామం





**విడవలూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త:** ఎన్నో ఏళ్ల నుండి నివాసముంటున్న పేద ప్రజలు ఇళ్లకు నోటీసుల పేరుతో ఇళ్లను కూల్చివేసే ప్రయత్నాలు చేయడం సరైన విధానం కాదని గ్రామస్తులు వెల్లడించారు. విడవలూరు పశు వైద్య శాఖ కార్యాలయం పరిధి రోడ్డులో 200 మంది గ్రామస్తులు నిరసనలు, ధర్నా, రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్నో ఏళ్ల నుండి పూరి గుడిసెల్లో ఉంటూ 10 ఏళ్ల నుండి ఇల్లు నిర్మించుకుని జీవనం సాగిస్తున్నామని ఎవరో గుర్తుతెలియని వ్యక్తులు ఫిర్యాదులు చేస్తే అధికారులు సర్వేలు చేసి నోటీసులు జారీ చేయడం ఏమిటని ఆందోళన చెందారు. కూలి పనులు చేసుకుని ఇల్లు నిర్మించుకుని పిల్లలను చదివించుకుంటుంటే ఒకసారిగా ఇళ్లను కూల్చే ప్రయత్నాలు ముమ్మరం చేయడం బాధితుల కుటుంబాలకు ఆత్మ హత్యలే శరణమన్నారు. పై అధికారులు స్పందించి ఇల్లు కూల్చే ప్రయత్నాలను విరమించుకునే విధంగా చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరారు.

## నర్సింహులు రెడ్డి చొరవ స్ఫూర్తిదాయకం



**కోవూరు,ఫిబ్రవరి 11ప్రభాతవార్త** : కోవూరు మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శివుని నరసింహులురెడ్డి తమ దాతృత్వాన్ని చాటుకుని పాఠశాలకు 10 ఫ్యాన్లు వితరణగా అందజేయడం ఇతరులకు స్ఫూర్తిదాయకమని పాఠశాల ప్రధా నోపాధ్యాయిని ఝాన్సీరాణి తెలిపారు. కోవూరులోని పచ్చిపాల రామనాథమ్మ బాలికోన్నత పాఠశాలలో సమావేశం మందిరం, పలు విద్యార్థుల తరగతి గదుల్లో ఫ్యాన్లు లేక ఉక్కపోతతో ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించిన నరసపింహులురెడ్డి ప్రత్యేకంగా చొరవ తీసుకుని వీటిని అందజేయడం ఆయన దాతృత్వానికి నిదర్శనమన్నారు. జెడ్పీటీసీ సభ్యులు శ్రీలత మాట్లాడుతూ ఈ పాఠశాల విద్యార్థులు రానున్న పదవ తరగతిలో మంచి మార్కులు సాధించి పాఠశాలకు మరింత పేరు తేవాలనిఆకాంక్షించారు.నరసింహులురెడ్డిగత సంవత్సరాలుగా పాఠశాలకు ఇటువంటి సేవలు చేస్తూనే ఉన్నారన్నారు. ఇంకాఈ కార్యక్రమంలో పడుగుపాడు సొసైటీ మాజీ అధ్యక్షుడు మల్లికార్జునరెడ్డి,ప్రముఖ వ్యాపారవేత్త సి.వెంకటసుబ్బయ్యలు పలుసూచనలు చేశారు.పాఠశాలకు ఫ్యాన్లు పంపిణీ చేశారు. ఉపాధ్యాయులు, విద్యా ర్థులు ఉన్నారు.

## పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి



**కోవూరు,ఫిబ్రవరి 11ప్రభాతవార్త** : కోవూరు పోలీస్ సర్కిల్ పరిధిలోని కోవూరు , ఇందుకూరుపేట పోలీస్స్టేషన్ల పరిధిలో పెండింగ్ కేసుల పరిష్కారంపై ఆయా స్టేషన్ల ఎస్సైలు ప్రత్యేక దృష్టి సారించి కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని కోవూరు సీఐ సుధాకర్రెడ్డి అన్నారు. కోవూరులోని సర్కిల్ కార్యాల యంలో మంగళవారం కోవూరు , ఇందుకూరుపేట మండలాలకు సంబంధించిన ఎస్సైలతో ప్రత్యేక సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర డీజీపీ, జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు ఆయా పోలీస్స్టేషన్ల పరిధిలోని ప్రాంతాల్లో సీసీ కెమెరాల ఏర్పాటు మరింత వేగవంతం చేయాలన్నారు. వ్యాపారస్తులు కూడా పూర్తిస్థాయిలో సహకరించి సీసీ కెమెరాలు ఏర్పాటు చేసు కుంటూ దొంగతనాలు పూర్తిగా రూపుమాపేందుకు అవకాశం ఉంటుందన్నారు. ఈ సందర్భంగా స్టేషన్ వారీగా కేసుల పురోగతిపై సమీక్షించారు. ఈ కార్యక్ర మంలో ఎస్సైలు రంగనాథ్గౌడ్, నాగార్జునరెడ్డి ఉన్నారు.

## వైభవంగా పల్లకి సేవ



**కోవూరు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త:** కోవూరులో వెలసి ఉన్న శ్రీ వీరాంజనేయ స్వామి దేవస్థానంలోమంగళవారంపర్వదినం సందర్భంగా ప్రాతఃకాలమునే స్వామివారికి ఆలయ ప్రధాన అర్చకులు జనార్ధనం నాగరాజాచార్యులు అభిషేక పూజలు సాంప్రదాయబద్దంగా భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. అనంతరం స్వామివారికి నాగవల్లి పత్రాలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం స్వామివారికి పల్లకి సేవ కార్యక్రమాలను కన్నులపండువగా నిర్వహించారు. చుటుపక్కల ప్రాంతాల నుంచి భక్తులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో రుత్వికులు సుబ్బయ్యస్వామి, నందకుమార్ స్వామి, ఫణీంద్రస్వామి, తదితరులు ఉన్నారు.

## వైభవంగా బ్రహ్మేశ్వరస్వామి పల్లకీసేవ



మనుబోలు ఫిబ్రవరి 11 ప్రభాతవార్త స్థానిక బ్రహ్మేశ్వరస్వామి దేవస్థానంలో మాఘ పౌర్ణమి సందర్బంగా స్వామి వారికి అమ్మవార్లకు ఘనంగా పల్లకీసేవ కార్యక్రమం జరిగింది. అర్చకులు ఫణీంద్రశర్మ శాస్రోక్తంగా పూజా కార్యక్రమాలు నిర్వహించారు. భక్తులు పెద్దఎత్తున పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. తీర్ధ ప్రసాదాలు స్వీకరించారు. ఈకార్యక్రమానికి ఉభయ కర్తలుగా ఆమంచర్ల సుధాకర్రెడ్డి వ్యవహారించారు.

## ప్రసాదం పథకం ద్వారా నిధులు మంజూరుకు వినతి





**వింజమూరు, ఫిబ్రవరి11,ప్రభాతవార్త:** వింజ మూరు మండలం నల్లగొండ గ్రామంలో నీలగిరి పర్వతంపై స్వయంభుగా వెలసియున్న శ్రీ శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ నరసింహస్వామి వారి ఆలయానికి ప్రసాదం పథకంకు రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను కేంద్ర ప్రభుత్వం పరిశీలించి ప్రసాదం పథకంకు నిధులు మంజూరు చేయించే విధంగా కేంద్ర టూరిజం శాఖ మంత్రి ఆలయ విశిష్టత వివరించి నిధులు మంజూరుకు సహకరించాలని నరసరావుపేట పార్లమెంటు సభ్యులు టీడీపీ పార్లమెంటరీ నేత లావు శ్రీకృష్ణదేవరాయలును, నెల్లూరు పార్లమెంటు సభ్యులు వేమిరెడ్డి ప్రభాకర్రెడ్డిను ఎఫ్సీఐ మాజీ డైరెక్టర్ అంకెనపల్లి ఓబులరెడ్డి ఢిల్లీలో కలిసి వినతిపత్రం అందజేశారు. నెల్లూరు జిల్లాలో ప్రముఖ పుణ్యక్షేత్రాలలో నల్లగొండ శ్రీ లక్ష్మీనరసింహస్వామి ఆలయం ఎంతో ప్రాచీనమైందని, ఈ ఆలయానికి ప్రతి రోజు భక్తులు పెద్ద సంఖ్యలో విచ్చేస్తారని ఇలాంటి దేవాలయాలకు కేంద్ర ప్రభుత్వం ప్రాధాన్యత కల్పించే ప్రసాదం పథకం ద్వారా నిధులు మంజూరుచేయించి ఆలయ అభివృద్ధి పరచాలని కోరారు.

## ఘనంగా కృష్ణచైతన్య విద్యాసంస్థల వార్షికోత్సవ వేడుకలు



**నెల్లూరు,ఫిబ్రవరి11 ప్రభాతవార్త-విద్య** నగరంలోని స్థానిక కృష్ణచైతన్యజూనియర్ కళాశాలల వార్షికోత్సవ వేడుకలను విద్యాసంస్థల వ్యవస్థాపకులు ఆర్వి.కృష్ణారెడ్డి, డైరెక్టర్ రాణా ప్రమోద్రెడ్డిలఆధ్వర్యంలో మంగళవారం నగరంలోని స్థానిక అనిల్ గార్డెన్స్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ముఖ్యఅతిధులుగా తూర్పురాయలసీయ ఉపాధ్యాయ ఎమ్మెల్సీ పర్వతరెడ్డి చంద్రశేఖర్రెడ్డి ముఖ్యఅతిధిగా పాల్గొని మాట్లాడారు. 26సంవత్సరాల క్రితం కృష్ణారెడ్డితో కలిసి విద్యాసంస్థలను స్థాపించటం జరిగిందన్నారు. కేవలం 140 మంది విద్యార్థులతో ప్రారంభమైన తవ విద్యాసంస్థలో నేడు 17వేల మంది విద్యార్థులు చదువుకుంటున్నారని తెలిపారు. తమ కళాశాలల్లో చదు వుకున్న విద్యార్థుల పిల్లలు కూడా నేత తమ విద్యాసంస్థల్లోనే చదువుకోవటం తమకు గర్వకారణమన్నారు. విద్యార్థి దశనుండే ఉన్నత లక్ష్యాలను ఏర్పాటు చేసుకుని వాటి సాధనన కోసం కృషిచేయ్యాలని పిలుపునిచ్చారు. ఇంటర్,డిగ్రీ విద్యార్థుల్లో ఉత్తమ ఫలితాలు సాధించిన వారికి బంగారు పతకాలను అందిచ నున్నామని తెలిపారు. తొలుత విద్యాసంస్థల నిర్వాహకులతో ఎమ్మెల్సీ చంద్రశేఖర్రెడ్డి జ్యోతి ప్రజ్వలన గావించి వేడుకలను ప్రారంభించారు. అనం తరం విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కళాశాల డీన్లు రామాంజనేయులు రెడ్డి, రాంగోపాల్రెడ్డి , పాయసం రమేష్, ఏఒ హరి, చిరంజీవి, సుధారాణి, అన్నీ క్యాంపస్ల ప్రిన్సిపాల్స్ తదితరులు పాల్గొన్నారు.

## బొజ్జనపల్లి పంచాయితీ నిధుల దర్వినియోగంపై విచారణ



**బొజ్జనపల్లి(రాపూరు),ఫిబ్రవరి11ప్రభాతవార్త** మండలంలోని బొజ్జనపల్లి పంచాయితీలో నిధుల దుర్వినియోగం ఆరోపణలపై మంగళవారం జిల్లా డివిజనల్ పంచాయితీ అధికారి రమణయ్య విచారణ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన పంచాయితీలో నిధుల వినియోగానికి సంబందించిన రికారులను క్షుణ్ణంగా పరిశీలించారు. పంచాయితీలో జరిగిన పనులు వాటి వివరాలు ఇందుకు ఖర్చు చేసిన వివరాలకు సంబందించిన రికార్డులు ఆయన పరిశీలించారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పంచాయితీలో నిధులు దుర్వినియోగంపై వచ్చిన ఆరోపణలతో విచారణ నిర్వహించడం జరిగిందని,విచారణ నివేధికను జిల్లాపంచాయితీ అధికారికి సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ విచారణలో యంపీడీఓ మారెళ్ళ భవాని,మండల పంచాయితీ విస్తరణాధికారి బాలకృష్ణా రెడ్డి, పంచాయితీ కార్యదర్శి అనల్ప తదితరులున్నారు.

## రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు



**బుచ్చి ఫిబ్రవరి 11 ప్రభాతవార్త** బుచ్చిరెడ్డిపాళెం మండలంలోని పంచేడు రైతు సేవా కేంద్రంలో రైతులకు ప్రత్యేక విశిష్ట గుర్తింపు సంఖ్య (ఫార్మర్ రిజిస్ట్రీ) గురించి స్పెషల్ డ్రైవ్ను నిర్వహించారు. ఈకార్యక్రమాన్ని జిల్లా వ్యవసాయ అధికారిణి పి.సత్యవాణి పరిశీలించారు.అనంతరం ఆమె మాట్లాడుతు రబీ 2024-25 సంవత్సరానికి గాను జిల్లాలో దాదాపు మూడు లక్షల 66 వేల ఏకరాలలో పంటల సాగు చేయడం జరిగిందని తెలియజేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాలు చేయాలని రైతుల దగ్గర నుండి అభ్యర్ధనలు వస్తున్నాయని ఆమె తెలిపారు. జిల్లా కలెక్టర్,జాయింట్ కలెక్టర్,అగ్రికల్చర్ డిఎం సివిల్ సప్లయిస్,కోపరేటివ్ సొసైటీల ద్వారా గత నెల రోజుల నుండి ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు సంబంధించి ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో 297 రైతు సేవా కేంద్రాలలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవడం జరిగిందని ఆమె చెప్పారు. జిల్లాలలో 11 లక్షల మెట్రిక్ టన్నుల పంట చేతికి రావడం జరుగుతుందని అన్నారు. కెఎన్ఎం 1638 ఆర్ఎన్ఆర్ 15048 రకాలు ప్రధానంగా సాగు చేయడం జరిగిందని చెప్పా రు. గత సంవత్సరం ఓపెన్ మార్కెట్లోపుట్టి ధాన్యం 21 వేల నుండి 24 వేల వరకు రేటు ఉందన్నారు. ఈ సంవత్సరం కూడా ఇలాగే రేట్లు ఉండ వచ్చునని అన్నారు. ధరలు తగ్గినట్లు అయితే రైతులుధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా వారి ధాన్యాన్ని అమ్ముకోవచ్చునని తెలిపారు. నిర్దేశిత ప్రమా ణాల ఆధారంగా రైతులు ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాల ద్వారా కొనుగోలు చేయడం జరుగుతుందని తెలియజేశారు. ఈకార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఎం.సురేంద్రరెడ్డి, ఏఈఓ ఎస్.ఇందు వీఏఏకె సుజాత, మాజీ వవ్వేరు బ్యాంకు చైర్మన్ సూరా శ్రీనివాసులురెడ్డి రైతులు పాల్గొన్నారు.

## ఆర్చరీ పోటీల్లో సత్తా చాటిన డాక్టర్ కిషోర్సరత్నం విద్యార్థులు




**నెల్లూరు,ఫిబ్రవరి11 ప్రభాతవార్త-విద్య** ఎపిజెన్కో నేలటూరులో నిర్వహించిన ఆల్ ఇండియా యూత్ ఇండోర్ఫీల్డ్ ఆర్చరీచాంఫియన్ షిప్ 2025 పోటీల్లో నగరంలోని స్థానిక సరస్వతి నగర్లోని డాక్టర్ కిషోర్సరత న్నం విద్యార్థులు సత్తా చాటాటి పతకాలు సాధించారు. రోనిష్ ఇంటివిద్యుయల్ చాంఫియన్ ట్రోఫీ,వెన్నెల, హంసినీలు బంగారు పతకాలను సొంతం చేసుకున్నారు. అలాగే సురార్చితసాయి సిల్వర్మెడల్ను శ్రీమంత్ బ్రాంజ్ మెడల్ను సొంతం చేసుకున్నారు.ఆదిత్యకృష్ణ బంగారు పతకం, హనిణి సిల్వర్ మెడల్ ను సాధించారు. ఈ సందర్బంగా పతకాలు సాధించిన విద్యార్థులకు మంగళవారం స్థానిక పాఠశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల జిఎంరామూర్తి నాయుడు మాట్లాడుతు తమ విద్యాసంస్థల అధినేతలు డాక్టర్ కృష్ణకిషోర్, వాసంతి కిషోర్లు పతకాలు సాధించిన వారికి శుభాకాంక్షలు తెలుపడం జరిగిందన్నారు. తమవిద్యార్థులకు చదువుతోపాటూ అన్నీ రంగాల్లో శిక్షణను ఇవ్వటం జరుగుతుందన్నారు. అనంతరం విద్యార్థులకు పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో జూనియర్ మేనేజర్ అజయ్సింగ్, ప్రిన్సిపాల్ మణిమాల, ప్రపూర్ణ, అద్యాపకులు , సబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సిఎంఏ 2025 ఫలితాల్లో సత్తా చాటిన జెనెక్స్ విద్యార్థులు



**నెల్లూరు,ఫిబ్రవరి11 ప్రభాతవార్త-విద్య** మంగళవారం ఇనిస్టిట్యూట్ ఆఫ్ కాస్ట్ అకౌంటెంట్స్ ఆఫ్ ఇండియా(ఐసిఎంఎఐ) విడుదల చేసిన జాతీయస్థాయి సిఎంఏ ఫలితాల్లో నగరంలోని స్థానిక జెనెక్స్ విద్యాసంస్థల విద్యార్థులు అత్యంత ప్రతిభ కనపరిచి సత్తా చాటారు. సిఎంఏ ఇంటర్ ఫలితాల్లో జాతీయస్థాయిలో 7 ర్యాంకులు, సిఎంఏ ఫైనల్స్లో జాతీయస్థాయిలో రెండు ర్యాంకులను కైవశం చేసుకున్నారు. కె.జోహన్ 12వ ర్యాంకు, అఖిల్ అయాన్38 వర్యాంకు, కె.అజయ్ 14వ ర్యాంకు, నవ్యశ్రీ 20వ ర్యాంకు, వెంకటహేమంత్ 21వ ర్యాంకు, ప్రవీణ్ కుమార్23 వ ర్యాంకు, నవీన్ 25వ ర్యాంకు, అమూల్య 37వ ర్యాంకు, పునీత్ 43వ ర్యాంకులు సాధించి సత్తా చాటారు. ఈ సందర్బంగా ర్యాంకులు సాధించిన విద్యార్థులు స్థానిక కళాశాలలో అభినందన కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యాసంస్థల చైర్మన్ వెంగళ్రెడ్డి, డైరెక్టర్ కొండలరావులు మాట్లాడుతు తమ విద్యార్థులు జాతీయస్థాయిలో ర్యాంకులు సాధించటంతోపాటూ సిఎంఏ ఇంటర్లో 134మంది, సిఎంఏ ఫైనల్స్లో 31మంది ఉతీర్ణత సాధించటం జరిగిందన్నారు. మెదటి అవకాశంలోనే సిఎంఏ లాంటి కటినమైనగ్రూపులను తమ విద్యార్థులు సులువుగా అధిగమించటం గర్వకారణమన్నారు. ఇంతటి ఉత్తమ ఫలితాలు సాధించేందుకు కృషి చేసిన విద్యార్థులకు , సిబ్బందికి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ర్యాంకర్లకు పుష్పగుచ్చాలు అందించి సత్కరించారు.ఈ కార్యక్రమంలో డీన్స్, ప్రిన్సిపాల్స్, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఏరియా హాస్పిటల్ అభివృద్ధికి లక్ష రూపాయలు విరాళం



కందుకూరు, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త కందుకూరు పట్టణానికి చెందిన గుంద్రెడ్డి రామకృష్ణ కందుకూరు పట్టణంలోని ఏరియా ఆసుపత్రిలో అభివృద్ధి కొరకు తన వంతుగా లక్ష రూపాయలు విరాళాన్ని కందుకూరు పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావుకి అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఇంటూరి నాగేశ్వరరావు మాట్లాడుతూ హాస్పిటల్ అభివృద్ధికి తన వంతుగా లక్ష రూపాయలు సహాయం అందించిన రామకృష్ణను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఏరియా హాస్పిటల్ సూపరింటెండెంట్ శకుంతలదేవి, డాక్టర్ ఇంద్రాణి, పట్టణ పార్టీ అధ్యక్షులు దామా మల్లేశ్వరరావు, హాస్పిటల్ కమిటీ మెంబర్ శిగా తిరుపాలు, ఒరుగంటి రామ్మూర్తి, కళ్యాణ్ పాల్గొన్నారు.

## అక్రమమైనింగ్ పూర్తి స్థాయిలో కట్టడి చేస్తా



**సైదాపురం, ఫిబ్రవరి 11, ప్రభాతవార్త** వెంకటగిరి నియోజకవర్గంలో అక్రమ మైనింగ్ను పూర్తి స్థాయిలో కట్టడి చేస్తానని ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ తెలిపారు. మండలంలోని మొలకలపూండ్ల రెవెన్యూకు సంబంధించిన గద్దతిప్ప వద్ద పేదలు సాగు చేసుకుంటున్న భూములను స్థానిక టీడీపీ నాయకులతో కలిసి మంగళవారం ఎమ్మెల్యే కురుగొండ్ల రామకృష్ణ పరిశీలించారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ మైనింగ్ లీజు అనుమతి కోసం చెన్నై, బెంగుళూరు, తెలంగాణ రాష్ట్రాల నుండి దరఖాస్తులు చేస్తుంటే మైనింగ్ రెవెన్యూ శాఖల అధికారులు వారికి మైనింగ్ నిర్వహించేందుకు అనుమతులు కోసం ఎన్ఓసీలు ఇస్తున్నారని ఆయన తెలిపారు. గద్దెలతిప్ప వద్ద ఉన్న 114 ఎకరాల్లో ఎస్సీ,ఎస్టీ, బీసీలకు చెందిన పేదలు సాగుచేసుకుంటున్న భూములకు మైనింగ్ అనుమతులు ఇవ్వడం సరికాదనిఅన్నారు.ఎన్ఓసీలు తీసు కువచ్చి పేదలు సాగుచేసుకుంటున్న వ్యవసాయ భూముల్ని ఖాళీచేయించమని కొంత మంది దౌర్జన్యాలకు పాల్పడుతున్నారని ఆయనఅన్నారు. పేదలు సాగుచేసుకుంటున్న భూములకు పట్టాపాస్ పుస్తకాలు ఇప్పించేందుకు ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని ఆయన తెలిపారు.మైనింగ్ డాన్లు అక్రమమైనింగ్ నిర్వహిస్తే, పూర్తిస్థాయిలో కట్టడి చేస్తాననిఆయనతెలిపారు. ఆయన వెంట టీడీపీ నాయకులు, అధికారులు ఉన్నారు.